క్లుప్తంగా

భక్తుల కొంగుబంగారం సూర్యగిరి ఎల్లమ్మ



భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని సూర్య గిరి ఎల్లమ్మ భక్తులకు కొంగు బంగారంగా మారింది. అమ్మవారికి ఇష్టమైన రోజు మంగళ వారం కావడంతో భక్తులు ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు, కానుకలు చెల్లించుకున్నారు. బోనాలు తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాగంణంలో సామూహిక సత్యానారాయణ వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాలక మండలి సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు



తుక్కుగూడ : మున్సిపాలిటీ పరిధిలోని తుక్కు గూడ, రావిర్యాల గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛభారత్ , ఇండియన్ స్వచ్ఛతా లీగ్–2 కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అధికారులు నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రం, తడి, పొడి చెత్త వేరు చేయడం తదితర అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమం లో మున్సిపల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే 'దళితబంధు' ఇవ్వాలి



దీఏఓకు వినతిపత్రం అందస్తున్న నాయకులు

కందుకూరు: దళితబంధు పథకాన్ని అర్హులకే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఆర్.చందు ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనం తరం డీఏఓ జ్యోతికి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్, మండల కార్యదర్శి బి.శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. అర్హులను విస్మరిస్తున్నారని విమర్శించారు. నిజమైన ల బ్ధిదారులను గుర్తించి పథకాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమించాల్సి వస్తుం దని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాల్‌రాజు, ఎ.కుమార్, ఎస్.న రసింహ, జి.కుమార్, జి.సత్యం పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



కందుకూరులో కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

కందుకూరు: తమ సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె మంగళవారం 16వ రోజు చేరింది. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు సుమలత, శ్రావణి, మమత, సవిత, సుగుణమ్మ, సుశీల, జంగమ్మ, రాములమ్మ, అలివేలు, బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహేశ్వరం: మండల పరిధిలోని సిరిగిరిపురం , మహేశ్వరం, మన్సాన్‌పల్లి గ్రామాల్లో బుధ వారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయడానికి మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డిలు హాజరుకానున్నారని ఎంపీడీఓ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని సిరిగిరిపురం గేటు వద్ద రూ.26 కోట్ల నిధులతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం, రూ.10 లక్షలతో కార్మిక భవన్, రూ.15 లక్షలతో మహేశ్వరం టౌన్‌లో కురుమ సంఘం భవన్, రూ. కోటి 20 లక్షలతో మహే శ్వరం టౌన్‌లో జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులు, రూ. కోటి రూపాయల నిధు లతో ఉప్పుగడ్డ తండాలో సంత్ సేవాలాల్, జగదాంబ శ్రీదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి శం కుస్థాపన, మన్సాన్‌పల్లి గ్రామ రెవెన్యూ పరి ధిలోని 9 కుల సంఘాలకు స్థలాలు కేటాయిం చి, ఒక్కో సంఘానికి రూ.10 లక్షల చొప్పున, మొత్తం 9 సంఘాలకు రూ.90 లక్షల నిధులతో శంకుస్థాపన చేయనున్నారు.

పారిశుద్ధ్య లోపం.. ప్రజలకు శాపం



శివనారాయణపురంలోని పాత కృష్ణవేణి స్కూల్ ముందు మురికి కూపంగా మారిన పరిసరాలు

- విషజ్వరాలు విజృంభణ
- దోమల బెడద, దుర్వాసనలతో విలవిల
- మూలనపడ్డ ఫాగింగ్ మిషన్లు
- విషజ్వరాలతో దవాఖానాలకు క్యూ

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్ ఆదాయం, అభివృద్ధిలో రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద కార్పొరే షన్‌గా పేరు గడించిందని చెబుతుంటారు. వాస్తవం గా ఆ పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. పం దులు, ఈగలు, దోమలు, కుక్కలు స్వైర విహారం చేస్తూ.. పారిశుద్ధ్యం లోపం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు ఉన్నాయి. బాలాపూర్, బడంగ్‌పే ట, అల్మాస్‌గూడ, నాదర్‌గుల్, కుర్మల్‌గూడ, వెంక టాపూర్, మల్లాపూర్, కమ్మగూడ, మామిడిపల్లి, బాలాజీనగర్, గాంధీనగర్‌తో పాటు స్లమ్ ఏరి యాల్లో పరిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బడంగ్‌పేట కార్పొరే షన్‌లో 32 డివిజన్లు, డివిజన్‌కొక కార్పొరేటర్, సిబ్బందికి కొదవ లేదు.. అయినప్పటికీ కార్పొరే షన్‌లోని అన్ని డివిజన్లు పారిశుద్ధ్య లోపంతో కంపు కొడుతున్నాయి. పట్టించుకునే నాథుడే కరువ య్యాడు. ఏడాది క్రితం డెంగీతో బాలాపూర్‌కు చెం దిన 5వ తరగతి విద్యార్థి సామ అంకిత్ మృతి చెం దిన విషయం తెలిసిందే. చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిసినా అధికారుల్లో చలనం లేదు.

ఎక్కడ చూసినా కంపు.. పందుల గుంపులు

బడంగ్‌పేట కార్పొరేషన్‌లో ఏ డివిజన్‌లోని కాల నీలు చూసినా దుర్గంధం వెదజల్లుతున్నాయి. పం దులు, దోమల బాధకు తట్టుకోలేక ప్రజలు సాయం త్రం కాగానే డోర్లు పెట్టుకుంటున్నారు. ఫాగింగ్ చేసినా దాఖలాలు లేవు. దోమలకు, పందులకు, కుక్కలకు నిలయాలుగా కాలనీలు మారాయని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంత పెద్ద కార్పొరేషన్‌లో పిడికెడు బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేదంటే కార్పొరేషన్‌ను ఎలా నడిపిస్తున్నారో ఇట్టే అర్థం అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.

దవాఖానాలకు క్యూ

దగ్గు, జలుబులు, జ్వరాలు, ఒళ్లు నొప్పులతో కాల నీవాసులు బాధపడుతున్నారు. ఊహించని విషజ్వ రాలు వ్యాప్తి చెందుతుండటంతో చిన్న పెద్ద, ముసలి అని తేడా లేకుండా ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానాలకు క్యూ కడుతున్నారు. జ్వరాలు ఎక్కు వగా ఉన్నవారు గాంధీ, ఉస్మానియాకు పరుగులు పెడుతున్నారు. మరి కొందరూ ప్రైవేట్ ఆస్పత్రు లను ఆశ్రయిస్తున్నారు. విషజ్వరాలతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, స్థానికంగా వైద్య సిబ్బంది కల్పించుకుని డెంగీ,, విషజ్వరాల పట్ల అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

" అధికారులదే బాధ్యత..



ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులు, స్థానిక వైద్య సిబ్బందికి ఉంది. పారిశుద్ధ్య లోపంతో వల్ల విష జ్వరాలు ప్రబలి ఎవరైనా మరణిస్తే ఆ బాధ్యత ప్రభుత్వానిదే. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో శానిటేషన్ లోపించింది. పందులు, దోమలు, కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. బ్లీచింగ్, ఫాగ్గింగ్ చేయడం మానేశారు.

–బొద్రమోని పురుషోత్తం, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి



గుర్రంగూడలోని ఆదిత్య కాలనీలో ఇళ్ల మధ్య మురుగునీరు

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మేయర్ ఎం.దుర్గ

మీర్‌పేట: పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ ఎం .దుర్గాదీప్‌లాల్ చౌహాన్ సూచించారు. 'స్వచ్ఛతా హీ సేవా' లో భాగంగా మంగళవారం బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య సిబ్బందికి 'సఫాయి మిత్ర సురక్ష' వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండి, ప్రజలంతా ఆరోగ్యంగా ఉం టారని అన్నారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ శిబిరం ద్వారా పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీ క్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే చికిత్స కోసం పెద్ద ఆస్పత్రులకు పంపిస్తామని చెప్పారు. ప్రతి మంగళవారం ఆస్ప త్రిలో మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నీలారవినాయక్, కమిషనర్ అల్లూరి వాణి, వైద్యాధికారి వైశాలి పాల్గొన్నారు.

ఎంపీపీని అవమానించడం సిగ్గుచేటు



బొక్క నరసింహారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కందుకూరు: మంత్రి సమక్షంలో స్థానిక ఎంపీపీని అవమానించేలా ప్రవర్తిం చడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్య క్షుడు బొక్క నరసింహారెడ్డి విమర్శిం చారు. మంగళవారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. మండలంలోని అభి వృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మహిళా ఎంపీపీని బీఆర్ఎస్ నాయకులు ప్రతిసారి కించపరిచేలా వ్యవహరించడం బాధాకరమన్నారు. మంత్రి, జెడ్పీచైర్‌పర్సన్‌ల సమక్షంలో ఇదంతా జరుగు తున్నా పట్టనట్లుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహ కారంతో జిల్లాకు పెద్ద ఎత్తున నిధులు వచ్చాయ న్నారు. అదే విషయాన్ని ఎంపీపీ చెబుతుంటే అడ్డు కోవడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌సీఐ గేట్ నుంచి రావి ర్యాల, కొంగర, తిమ్మాపూర్, మాదా పూర్, గుమ్మడివెల్లి, ఆకులమైలారం మీదుగా మీర్‌ఖాన్‌పేట వరకు 22.80 కిలోమీటర్ల మేర రహదారిని అభివృ ద్ధి చేయడానికి రూ.30 కోట్లు మం జూరు చేయించారన్నారు. శం షాబాద్–కోళ్లపడకల్‌కు రూ.15 కోట్లు, కొత్తూర్–కేశంపేట వరకు రూ.20 కోట్లు, షాద్‌నగర్–ఆమన్‌గల్లు వరకు రూ.37 కోట్లు కేటాయించారన్నారు. కేంద్రం నుంచి ఏం తెచ్చారని ప్రశ్నించే వారికి ఇదే సమాధానమ న్నారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, జిల్లాకు అదే స్థాయిలో ఎందుకు కేటాయించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మహేశ్వరం: నిరసన చేస్తున్న ఆశ కార్యకర్తలు



సమ్మెలో పాల్గొన్న ఆశ వర్కర్లు

సీఐటీయూ నేత శేఖర్

మహేశ్వరం: గ్రామాల్లో పని చేస్తున్న ఆశ కార్యక ర్తలకు కనీస వేతనం రూ.18 వేలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఏర్పుల శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మం గళవారం ఆశ కార్యకర్తలు 2వ రోజూ విధులు బహి ష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు సేవ చేయడంలో ఆశ కార్యకర్తలు ముందు వరుసలో ఉం టారన్నారు. గర్భిణిలు, బాలింతలు, షుగర్ వ్యాధిగ్రస్తులకు అనేక రకాల సేవలు అందిస్తు న్నారని వివరించారు. ప్రభుత్వ ఆశకార్యకర్తలతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు శైలజ, జ్యోతి, నిర్మల, విజయ,అనిత,శోభ, మంజుల,మమత, అరుణ పలువురు పాల్గొన్నారు.

రెండో రోజూ ఆశ వర్కర్ల సమ్మె

కందుకూరు: తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆశవ ర్కర్లు సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె మంగళ వారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ... ఆశ వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన అన్ని సౌక ర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో ఆశ వర్కర్లు జయసుధ, ముంతాజ్‌బేగం, అప్రోచ్, హేమలత, స్వప్న, అనిత, వెంకటమ్మ, అలవేలు, శారద, సుగుణ, కృష్ణవేణి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా 11కేవీ లక్ష్మారెడ్డిపాలెం ఫీడర్ పరిధిలోని కాల నీల్లో బుధవారం ఉ.11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా వేణుగోపాల్‌రెడ్డి



మీర్‌పేట: బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మీర్‌పేట కార్పొరేషన్ రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన పాలకుర్తి వేణుగోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి మం గళవారం ఆయనకు నియామకపత్రం అందజే శారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలు, ఆదర్శా లకు కట్టుబడి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన మీర్‌పేట పార్టీ అధ్యక్షుడు పెం డ్యాల నర్సింహ, ప్రధాన కార్యదర్శులు సోమేశ్వర్, గాజుల మధు, కీసర గోవర్ధన్‌రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ కళాశాలకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, జెడ్పీటీసీ తదితరులు

కందుకూరు: ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు కేటా యించిన మెడికల్ కళాశాలను మండలంలోని మీర్‌ఖాన్‌పేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 120లో నిర్మించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం ఆర్డీఓ సూరజ్‌కుమార్, తహసీల్దార్ గోపాల్, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్ తదితరులు క్షేత్రస్థాయిలో ఆ స్థలాన్ని పరిశీలించారు. 30 ఎకరాల్లో మెడికల్ కళాశాలతో పాటు 400 పడకల ఆస్పత్రి నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లా డుతూ.. త్వరలో భవన నిర్మాణాలకు అధికారికంగా శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. మహే శ్వరం నియోజకవర్గాన్ని మంత్రి సబితారెడ్డి అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, చిర్ర సాయిలు, కాకి దశరథ, ఈశ్వ ర్‌గౌడ్, మీర్‌ఖాన్‌పేట ఎంపీటీసీ కాకి రాములు, సర్పంచులు గోపాల్‌రెడ్డి, జ్యోతిచంద్రశేఖర్, సర ళజంగయ్య, డైరెక్టర్ పి.ఆనంద్, నాయకులు ఢిల్లీ శ్రీధర్, జైపాల్, నరసింహ పాల్గొన్నారు.

మహేశ్వరం ఇన్‌చార్జి ఎంపీపీగా సునీతానాయక్



కె.సునీతానాయక్

మహేశ్వరం: మహేశ్వరం మండల ఇన్‌చార్జి ఎంపీ పీగా వైస్ ఎంపీపీగా కె.సునీతానాయక్‌ని నియ మిస్తూ జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీపీగా ఉన్న కోరుపోలు రఘుమారెడ్డి ఎంపీపీ పదవికి రాజీ నామా చేసి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దీంతో వైఎస్ ఎంపీపీగా ఉన్న సునీతా నాయక్‌కు ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలను అప్పగించారని ఎంపీడీఓ నర్సింహ తెలిపారు. బుధ వారం ఉ. 9 గంటలకు ఎం పీడీఓ కార్యాలయంలో ఎం పీపీ చాంబర్‌లో ఇన్‌చార్జి ఎంపీపీగా పదవీ బాధ్య తల స్వీకార కార్యక్రమం ఉంటుందన్నారు.



బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

వినాయక పూజలు

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని మండపాల వద్ద గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి వారికి పలు రకాల ప్రసాదాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు చోట్ల భక్తులకు అన్నదానం చేశారు. పాడి పం టలు, పిల్లపాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు.



తుక్కుగూడ: రావిర్యాల శ్రీలక్ష్మీ నరసింహ భజన మండలి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



మల్లాపూర్ గణేశుడి పూజలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎల్మేటి అమరేందర్‌రెడ్డి



బీష్మానగర్‌లోని వినాయకుడి మండపం వద్ద పూజలు చేస్తున్న మహిళలు



కందుకూరు చౌరస్తాలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



పహాడీషరీఫ్: వినాయక పూజల్లో పాల్గొన్న కౌశిక్‌రెడ్డి, మహ్మద్ పర్వేజ్‌లు

వీరనారి చాకలి ఐలమ్మకు నివాళి

బడంగ్‌పేట్: భూస్వామ్య పెత్తందారి వ్యవస్థపై, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన తొలి తెలంగాణ ఉద్యమనాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం 5వ డివిజన్‌లోని వినా యకహిల్స్ కాలనీ పేస్–2లో కాలనీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి యువత ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రజకసంఘం అధ్యక్షుడు వెంకటేష్, రమేష్, మహేష్ కాలనీ అధ్య క్షుడు కృష్ణ తదితరులున్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

కందుకూరు: మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రజకాభి వృద్ధి సంస్థ జిల్లా ప్రధానకార్యదర్శి సోమరాజు వెం కటేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆమె చిత్రప టానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మరాజు మల్లేష్, నాయకులు పగడాల రం గయ్య, గూడూరు బాల్‌రాజు, సురేందర్, కృష్ణ, కుమార సత్తయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి సత్తయ్య, మండల ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు సురేందర్ పాల్గొన్నారు.

గూడూరులో..

రజకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంస్థ గ్రామశాఖ అధ్యక్షుడు కె.రమేష్, సర్పంచ్ శ్రీలతశ్రీహరి, ఎంపీటీసీ ఎల్లా రెడ్డి, ఆ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు స్ఫూర్తి ఐలమ్మ



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుడాకాంప్లెక్స్: వీర వనిత చాకలి ఐలమ్మను యువత ఆదర్శంగా తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని సరూర్‌నగర్ డివిజన్ పరిధి చౌడీ వద్ద ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. అణిచివేత, దోపిడీ, అన్యాయాలు ఎక్కువైనప్పుడు ఎదిరించడమే మార్గ మంటూ ఐలమ్మ చేసిన పోరాటం ఎంతోమందికి స్ఫూర్తిదాయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, మనోహ ర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శివప్రసాద్, గణేష్‌నేత, మధు సూదన్‌రావు, హైమద్, రమేష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేటలో

మీర్‌పేట: చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లెలగూడ చందన చెరువు కట్టపై గల ఐలమ్మ విగ్రహానికి బీజేపీ మీర్‌పేట అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ్మా పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, కరుణానిధి, పల్లె జంగయ్యగౌడ్, స్థానిక రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు చల్లా నర్సింహారెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



సరూర్‌నగర్‌లో ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న చల్లా నర్సింహారెడ్డి, తదితరులు



కందుకూరు చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజకాభివృద్ధి సంస్థ నేతలు



గూడూరులో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మీర్‌పేట: ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు